www.ninadam.co.in
# నినాదం
నిఖార్సైన జర్నలిజం
ఆదివారం 3 మార్చి 2024
తెలంగాణ ప్రాంతీయం
పేజీలు : 08

వైభవంగా శ్రీ భ్రమరాంబమల్లికార్జున స్వామి
## కల్యాణ మహోత్సవం



02



- దిశా నిర్దేశం లేని అనుమతి పత్రాలతో మట్టి తరలిస్తున్న వ్యాపారులు
- చోద్యం చూస్తున్న అధికారులు...
- సమాచారం ఉన్నా స్పందించని వైనం

# కలెక్టర్ ఆదేశాలు భే ఖాతర్...

### జోరుగా అక్రమ మట్టి రవాణా

కొల్చారం, మార్చి 2 ( నినాదం న్యూస్):
కలెక్టర్ ఆదేశాలను భే ఖాతరు చేసి మట్టి అక్రమ రవాణా చేస్తున్నా చర్యలు తీసుకోవాల్సిన మండలాధికారులు చేష్టలుడిగి చోద్యం చూస్తున్న తీరు సర్వత్రా చర్చనీయాంశమైంది. మెదక్ జిల్లా కొల్చారం మండలం వెంకటాపూర్ గ్రామ శివారులోని 30/29 సర్వేనెంబర్ గల భూమి నుండి పాపన్నపేట మండలం నాగ్సన్ పల్లి గ్రామ శివారు ప్రాంతమైన ఏడుపాయల వన దుర్గ భవాని మాత ఆలయ ప్రాంగణానికి శుక్రవారం అర్ధరాత్రి నుండి శనివారం మధ్యాహ్నం వరకు యతేచ్ఛగా అక్రమ మట్టి రవాణా కొనసాగింది. ఈ విషయమై కొల్చారం తహసిల్దార్ గఫర్ మియాను ప్రశ్నించగా తలా తోక లేని అనుమతి పత్రాలను చూయిస్తూ ఈ విషయం ఇప్పుడే నా దృష్టికి వచ్చిందని, వెంటనే తగిన చర్య తీసుకుంటానని చెప్పి, ఎటువంటి చర్యలు లేకుండా మట్టి తరలించిన వాహనాలను వదిలివేయడం కొసమెరుపు. అనుమతి పత్రాన్ని పరిశీలించి చూడగా 1000 మిలియన్ టన్నుల మొరం తవ్వుకొనవచ్చునని, అనుమతించిన పరిమాణం పూర్తి కాగానే వారం లోపల సంబంధిత బిల్లులతో సహా అనుమతి పత్రాన్ని వాపసు చేయాలని ఉన్నప్పటికీ, మట్టిని ఎక్కడికి తరలించాలి, ఏ వాహనాలకు అనుమతి ఉంది అన్న వివరాలు ఏవీ లేవు. ఇదిలా ఉండగా అనుమతి పొందిన వాహనాలు ప్రతి ట్రిప్పు తూకం వేయించిన వే బిల్లులు ఏవీ లేకపోవడం గమనార్హం. శుక్రవారం అర్ధరాత్రి నుండి మట్టిని తరలిస్తున్నా ఇప్పటివరకు ఎంత పరిమాణంలో మట్టిని తరలించారు అన్న లెక్క పత్రం అధికారుల దగ్గర లేకపోగా మట్టి తరలించిన వాహనాలను ఇటువంటి చర్యలు లేకుండా వదిలివేయడం పలు అనుమానాలకు దారితీస్తోంది.



## బస్సు లేక ఇంటర్ విద్యార్థుల అవస్థలు

నారాయణఖేడ్ నియోజకవర్గం లోని బాచేపల్లిమహాత్మ జ్యోతిబాపూలే బాలికల గురుకుల విద్యార్థులు ఇంటర్మీడియట్ పరీక్షలు రాయడానికి కల్హేర్ పరీక్షా కేంద్రానికి వెళ్లాల్సి ఉండగా బస్సు లేక విద్యార్థులునాన్న అవస్థలు పడుతున్నారు. యాజమాన్యం బాలికలకు సరియైన రవాణా సౌకర్యం కల్పించకుండా ఓకే వ్యాన్ లో విద్యార్థులను పరీక్ష కేంద్రానికి తరలిస్తున్నారు.

నిజాంపేట్, మార్చి 2 (నినాదం న్యూస్ )

### గత 30 సంవత్సరాలుగా ఇండ్లు
## కట్టుకోలేక ఇబ్బంది పడుతున్నాం



అల్వాల్ మార్చి 02 (నినాదం న్యూస్): గత 30 సంవత్సరాలుగా ఇళ్లు కట్టుకోలేక ఇబ్బంది పడుతున్నామని, 1989 సంవత్సరంలో రిజిస్టర్ దస్తావేజులు కలిగి.. కోర్టు కేసు ఉన్నందున, కొందరు పోగా మిగిలిన 75, 80 సంవత్సరాల వాళ్ళం ఉన్నామని గ్రీన్ ఫీల్డ్ కాలనీ వాసులు ఆందోళన వ్యక్తం చేశారు. శనివారం అల్వాల్ సర్కిల్ బొల్లారం డివిజన్ 133 డివిజన్ పరిధిలోని గ్రీన్ ఫీల్డ్ కాలనీలో వారు మీడియా సమావేశం నిర్వహించారు.

2లో

## పోటీపరీక్షలకు ఒకవైపు శిక్షణ... రెండు ఉద్యోగాలు సాధించిన డాక్టర్ గుడ్ల.శ్రీను



**మిర్యాలగూడ మార్చి 2 (నినాదం న్యూస్ ):** నల్లగొండ జిల్లా మిర్యాలగూడ మండలం అలగడప గ్రామానికి చెందిన గుడ్ల శ్రీను తెలంగాణ గురుకుల బోర్డు ఇటీవల వెలువరించిన గురుకుల టీచర్స్ ఫలితాల్లో జూనియర్ లెక్చరర్ ( జేయల్)-తెలుగు (పిజిటి) టీచర్ వంటి రెండు ప్రభుత్వ ఉద్యోగాలను సొంతం చేసుకున్నాడు.ఒకవైపు తెలుగు సాహిత్య విద్యార్థులకు పోటీపరీక్షల కొరకు శిక్షణనిస్తూ తాను గురుకుల పరీక్షలకు హాజరై కష్టపడి తాను అనుకున్న లక్ష్యాన్ని సాధించాడు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో ఎంఏ. తెలుగు,ఎంఫిల్ పూర్తి చేసిన తదనంతరం ఉస్మానియా విశ్వవిద్యాలయంలో పీ.హెచ్. డీ. పూర్తిచేసి డాక్టరేట్ పట్టాను పొందారు.జీవితంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్న శ్రీను ఎలాగైనా ఉద్యోగం సాధించాలనే పట్టుదలతో ఒకేసారి రెండు ఉద్యోగాలకు ఎంపికవ్వడం పట్ల వారి కుటుంబ సభ్యులు , మిత్రులు, అలగడప గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు.

## జిల్లా కేంద్రంలోనేటి ప్రజావాణి రద్దు: జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్

**ఖమ్మం, మార్చి 2:(నినాదం న్యూస్ ):** ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి ప్రత్యేక డ్రైవ్ చేపట్టుచున్నందున, రెవిన్యూ అధికారులు ఈ కార్యక్రమంలో నిమగ్నమవుటచే వచ్చే సోమవారం అనగా మార్చి 4న సత్తుపల్లి పట్టణంలో చేపట్టనున్న ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దుచేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ ఒక ప్రకటనలో తెలిపారు. వచ్చే సోమవారం ప్రజావాణి కార్యక్రమం ఖమ్మం కలెక్టరేట్ లోనూ ఉండదని, ప్రజలు గమనించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## వైభవంగా శివపార్వతుల కళ్యాణం మహోత్సవం



**సంగారెడ్డి ప్రతినిధి, మార్చి 2(నినాదం న్యూస్):** సదాశివపేట మండలంలోని తంగడపల్లి శ్రీ కోటి బిల్వ లింగేశ్వర మఠం శ్రీ గురు గంగాధర మహా స్వామి ఆశ్రమం 28వ వార్షికోత్సవ మహోత్సవాన్ని పురస్కరించుకొని ఆదిదంపతులైన శివపార్వతుల కళ్యాణ మహోత్సవం డాక్టర్ మహంతయ్య స్వామి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. కళ్యాణ మహోత్సవం అనంతరం ఆశ్రమ సన్నిధిలో పల్లకి సేవ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వీరశైవ సమాజం జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు ఇప్పపల్లి నర్సింలు జిల్లా ప్రధాన కార్యదర్శి అన్మిశెట్టి జయప్రకాష్, రాష్ట్ర నాయకులు కొంక రాజేశ్వర్, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు ప్రభుత్వ లక్ష్యం



**నూతనకల్ మార్చి 2నినాదం న్యూస్:** అర్హులైన ప్రతి ఒక్కరు సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ప్రజా పాలనా సేవా కేంద్రం మండల ప్రజా పరిషత్ ప్రారంభం కానుందని శనివారం నాడు ఎంపీడీవో సునీత అన్నారు. తాసిల్దార్ శ్రీనివాసరావు మాట్లాడుతూ గ్రామంలో అర్హులైన ప్రతి ఒక్కరికి సోమవారం నుండి సంక్షేమ పథకాలు అందించడంలో ఆరు గ్యారంటీ దరఖాస్తు చేసుకోవాలని పథకాల కోసం ప్రజలు ప్రభుత్వ కార్యాల చుట్టు తిరగకుండా మీసేవా అధికారులు చుట్టు తీరగకుండా, ప్రభుత్వమే ప్రజల ముందుకు వచ్చి రూపాయ ఖర్చు లేకుండా నూతన వరంబడిక ప్రారంభించిందన్నారు. ఈనాటి కార్యక్రమంలో కంప్యూటర్ ఆపరేటర్ నవీన్, అధికారులు, పంచాయతి కార్యదర్శి, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ భ్రమరాంబమల్లికార్జున స్వామి కల్యాణ మహోత్సవం





**సదాశివపేట మార్చి 2(నినాదం న్యూస్).** మండల పరిధిలోని ఆత్మకూరు గ్రామంలో శ్రీ భ్రమరాంబమల్లికార్జున స్వామి దేవాలయం పంచదశ వార్షికోత్సవం పురష్కరించుకొని స్థానిక ఆలయ కార్యక్రమ నిర్వాహకుల ఆధ్వర్యంలో అమ్మవారి స్వామివార్ల కల్యాణ మహోత్సవ కార్యక్రమం నేత్ర పర్వంగా సాగింది. శనివారం ఆధ్యాత్మిక కార్యక్రమలతో కళ్యాణ మహోత్సవం కు విచ్చేసిన భక్తులు భక్తి పారవశ్యంలో మునిగి తేలారు. సాయంత్రం వరకు కూడా భారీగా హాజరైన భక్తజనం దైవ చింతనలో గడిపారు. రామారావు జోషి ఆధ్వర్యంలో వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య మల్లికార్జున, భ్రమరాంబ దేవీల కల్యాణోత్సవాన్ని కన్నుల పండువగా జరిపారు. అనంతరం ఉత్సవమూర్తులను వాహనంపై ఊరేగించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల రైతు బంధు అధ్యక్షులు అమరేందర్ రెడ్డి, బి ఆర్ ఎస్ మాజీ మండల అధ్యక్షులు ,ఎంపీటీసీ సత్యనారాయణ , తాజా మాజీ సర్పంచ్ ఇందూరి గంగన్న తాజా మాజీ సర్పంచ్ ఇందూరి గంగన్న, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, యువజన సంఘాలు, పరిసర గ్రామాలకు ప్రజలు, మహిళలు ,భక్తులు భారీగా పాల్గొన్నారు.వార్షికోత్సవం ఘనంగా ముగిసింది.

# అక్రమ ఇసుక రవాణాపై ఎస్ ఐ ఉక్కుపాదం

**అంతర్గాం ఎస్ ఐ వెంకట్**

**అక్రమ దారులు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదు**

**నినాదం కథనంతో కదలిక..**







**గోదావరిఖని మార్చి 02 (నినాదం న్యూస్):** శనివారం నినాదం దినపత్రికలో ప్రచురించిన కథనంతో అధికారుల్లో కదలిక మొదలైంది. మండలంలోని అక్రమ ఇసుకదారులపై అంతర్గం ఎస్ ఐ వెంకట్ ఉక్కు పాదం మోపారు. ఈ మేరకు స్థానిక అంతర్గాం ఎస్సై వెంకట్ తనిఖీలను ముమ్మరం చేశారు. ఇందులో భాగంగా శనివారం గోలి వాడ ఇసుక రీచ్ నుండి శాంటాక్స్ ద్వారా వచ్చే ట్రాక్టర్లని ఎల్లంపల్లి వద్ద తనిఖీలు నిర్వహించారు. ఇందులో భాగంగా ఇసుక ట్రాక్టర్ల మెసేజ్ లు, వేబిల్స్, ధ్రువపత్వాలను, పరిశీలించారు. ధ్రువపత్రాలు సరిగా లేని, డ్రైవింగ్ లైసెన్స్ లేని వారికి ఫైన్లు వేసి వదిలిపెట్టారు. ఎల్లంపల్లి వద్ద పోలీసులు తనిఖీలు నిర్వహిస్తున్నారన్న విషయం తెలుసుకున్న అక్రమ ఇసుకదారులు తోక ముడిచారు. అయినప్పటికీ పోలీసులు ఒకటి రెండు అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లను పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు. స్థానిక అంతర్గం ఎస్ఐ మాట్లాడుతూ గోదావరినుండి అక్రమ ఇసుక రవాణా చేసే వారిపై పటిష్టమైన పర్యవేక్షణ చేస్తున్నామని. నేను చార్జి తీసుకున్నప్పటినుండి అనుమతి లేకుండా దొంగచాటున కొట్టే అనేక ఇసుక ట్రాక్టర్లను పట్టుకున్నామని అన్నారు. ఏది ఏమైనప్పటికీ ఈ అక్రమ ఇసుక రవాణా చేసే ఇసుకాసురుల పట్ల నేను కఠినంగా ఉంటానని వారు ఎంతటి వారైనా ఉపేక్షించనని అక్రమంగా ఇసుక తరలిస్తే కేసులు తప్పవని, శాంటాక్స్ ద్వారా మాత్రమే ఇసుక తరలించాలని ఎస్సై అన్నారు. అక్రమ ఇసుకదారుల పట్ల ఒక అంతర్గ మండలంలో ఒక యముడిలా తయారయ్యారని స్థానిక మండల ప్రజలు చర్చించుకుంటున్నారు. ఏది ఏమైనప్పటికీ అంతర్గాం మండలానికి ఒక మంచి ఆఫీసర్ వచ్చారని మండల ప్రజల్లో చర్చ జరుగుతుంది. ఈ అక్రమ ఇసుకదారుల ఆగడాలు మున్ముందు ఎలా ఆపుతారో వేచి చూడాల్సి ఉంది..

# గత 30 సంవత్సరాలుగా ఇండ్లు కట్టుకోలేక ఇబ్బంది పడుతున్నాం



**అల్వాల్ మార్చి 02 (నినాదం న్యూస్):** గత 30 సంవత్సరాలుగా ఇళ్లు కట్టుకోలేక ఇబ్బంది పడుతున్నామని, 1989 సంవత్సరంలో రిజిస్టర్ దస్తావేజులు కలిగి.. కోర్టు కేసు ఉన్నందున, కొందరు పోగా మిగిలిన 75, 80 సంవత్సరాల వాళ్ళం ఉన్నామని గ్రీన్ ఫీల్డ్ కాలనీ వాసులు ఆందోళన వ్యక్తం చేశారు. శనివారం అల్వాల్ సర్కిల్ బొల్లారం డివిజన్ 133 డివిజన్ పరిధిలోని గ్రీన్ ఫీల్డ్ కాలనీలో వారు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రీన్ ఫీల్డ్ కాలనీలో గత 30 సంవత్సరాల క్రితం ఇళ్ల స్థలాలు కొనుక్కొని 1989 సంవత్సరంలో రిజిస్టర్ దస్తావేజులు ఉండి.. కోర్టు కేసు మూలాన ఇంట్లో కట్టుకోలేక ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయము స్థానిక అధికారులకు పాలకులకు తెలుసునని కోర్టులో కేసు ఉన్నందున 166 జీవో ద్వారా దరఖాస్తు చేసుకున్న పరిష్కరించబడలేదని వాపోయారు. కాలనీలో 120 ఇండ్లు ఉండగా, మిగతా ప్లాట్లు కోర్టు స్టే కారణంగా ఖాళీగా ఉన్నాయని తెలిపారు. తమందరు 75 నుండి 80 సంవత్సరాల వాళ్లమని కొందరు పోగా, మిగిలిన తాము పాలకులు, కోర్టులు, అధికారులు తమకు న్యాయం చేస్తారని ఎదురు చూస్తున్న తరుణంలో పిడుగు పడ్డట్టుగా గత రెండు రోజుల నుండి స్థానికులు సంజీవరెడ్డి, మల్లారెడ్డి, మోహన్ రెడ్డి అనే వ్యక్తులు తమ ప్లాట్లను చెరిపి.. రేకులతో ప్రహరీ నిర్మించారని, సుమారు 40 మందిని మొహరించి, బెదిరిస్తూ దౌర్జన్యంగా కబ్జా చేశారని ఆరోపించారు. దీంతో జిల్లా అధికారులకు కలెక్టర్ కు సమాచారం ఇచ్చిన ఫలితం లేదని.. మూడు రోజుల తర్వాత పని ఆగినదని ఇది తాత్కాలికమైనదని ఆవేదన చెందారు. 1987లో వెంచర్ అయ్యి 1989లో రిజిస్టరై ఇండ్లు కూడా ఉన్న స్థలంలో స్థానికులతో కుమ్మక్కై 2023 సంవత్సరంలో పాస్ బుక్ లను అందించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని తమకు న్యాయం చేయాలని ముఖ్యమంత్రి కి అర్జిపెట్టుకున్నామని వెల్లడించారు. తాసిల్దార్ భావిస్తున్నట్లుగా సర్వేనెంబర్ 385, 386 రిసర్వ్ చేయించడం వల్ల పరిష్కారం లభించదని, కావున గత ప్రభుత్వాల వల్ల దగాపడ్డ తమకు ప్రియతమ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సుముఖంగా న్యాయం చేయాలని ప్రార్థిస్తున్నామన్నారు. దీనిపై వెంటనే చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని మీడియా ద్వారా కోరుతున్నామని వివరించారు.

# దుద్దిళ్ల శ్రీపాదరావు సేవలు మరువలేనివి

- మంథని నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత శ్రీపాదరావు
- శ్రీపాదరావు 87వ జయంతి సందర్భంగా ఘనంగా నివాళులు
- ప్రజల కోసం జీవించిన మహా త్యాగి శ్రీపాదరావు
- ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



**రామగిరి, మార్చి 2 (నినాదం న్యూస్)**
మంథని నియోజకవర్గ ప్రజల ఆపద్బాంధవుడు... ఏనాడు మరువని నాయకుడు... అజాతశత్రువు శ్రీపాదరావు, దుద్దిళ్ల శ్రీపాదరావు సేవలు మరువలేనివి అని తెలంగాణ రాష్ట్ర ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. దుద్దిళ్ల శ్రీపాదరావు 87వ జయంతి సందర్భంగా రామగిరి మండలంలోని రామయ్యపల్లి గ్రామంలో శ్రీపాదరావు విగ్రహానికి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన చేసిన సేవలను కొనియాడారు. అదే విధంగా మండలంలోని కలవచర్ల గ్రామంలో, సెంటినరీ కాలనీ లో, బేగంపేట, పన్నూరు, 8వ కాలనీ లో, కమాన్పుర్ గ్రామంలో, వివిధ గ్రామాల్లో, తహసీల్దార్ కార్యాలయంలో, ఎంపిడివో కార్యాలయంలో దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సెంటినరీ కాలనీ ఏర్పాటు చేసిన చలివేంద్రం ను మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రారంభించారు. బేగంపేట గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ బోర్కర్ రామచంద్ర రావు, ఎంపిడివో శైలజ, ఎంపిపి ఆరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్, మాజీ ఎంపీపీ కోలేటి మారుతి, నాయకులు టి.తిరుపతి యాదవ్, గంట వెంకట రమణ రెడ్డి, ముస్త్యాల శ్రీనివాస్, కాటం సత్యం, తోట చంద్రయ్య, కోట రవీందర్ రెడ్డి, తీగల సమ్మయ్య, ఎండి.మంజూరు, బండారి సదానందం, కండె పోశం, కొప్పుల గణపతి, చిందం మహేష్, దాసరి శివ, వైనాల రాజు, భాస్కరరావు, బొల్లవరం భాస్కర్ రావు, యండి మంజూరు, ముచ్చకుర్తి శ్రీనివాస్, వేము కనకయ్య, నాయకులు వీరబోయిన రాజమౌళీగౌడ్, ఆసం రాజు, రేండ్ల క్రిష్ణమూర్తి, కన్నూరి రాజేశ్వరి, దాసరి మనోజ్, మామిడి హరీష్, గుండ శంకరయ్య, వేముల శ్రీనివాస్, గంట తిరుపతి రెడ్డి, కన్నూరి సింగరేణి సంపత్, మేస్త్రి శరీఫ్, టి.కుమారస్వామి, రేండ్ల సుధాకర్, కందికట్ల శ్రీనివాస్, కన్నాల సతీష్, బూడిది రాజేందర్, కొట్టె నాగరాజు, వేము అంజి, బూస వెంకటరమణ, గడ్డి శ్రీధర్, వేముల అనీల్ నేత, పెద్ది పవన్, ఇజ్జగిరి రాజు(లడ్డు), మారేళ్ళీ రాజిరెడ్డి, శంకర్ నాయక్, చాట్ల సదానందం, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వర్గీయ శ్రీపాదరావు జయంతి వేడుకలు



**గోదావరిఖని, మార్చి 2 (నినాదం న్యూస్)**
మాజీ సర్పంచ్ రామగిరి లావణ్య అధ్వర్వంలో స్వర్గీయ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాద రావు 87వ జయంతి వేడుక సందర్బంగా ముస్త్యాల గ్రామంలో శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాల వేసి పాల అభిషేకం చేయడం జరిగింది. ముస్త్యాల గ్రామ గవర్నమెంట్ స్కూలు విద్యార్థులు, మరియు ఉపాధి హామీ కూలీల మధ్య కేక్ కటింగ్ చేసిన తరువాత ఉపాధి హామీ కూలీలకు అరటి పండ్లు పంపిణీ చేయడం జరిగింది .ఈ సందర్భంగా తాజా మాజీ సర్పంచ్ రామగిరి లావణ్య మాట్లాడుతు శ్రీపాద రావు ఆశయాలను ఆచరణలో నడిపిస్తున్న శ్రీ దుద్దిళ్ల శ్రీపాదరావు, తనయుడు శ్రీ దుద్దిళ్ల శ్రీదర్ బాబు మన మంథని నియోజకవర్గం నుండి మంథని ఎమ్మెల్యేగా గెలుపొందినప్పటికి నుండి రాష్ట్ర స్థాయిలో మంథని నీ రాష్ట్రం లో ఆగ్రస్థానానికి తీసుకు రావడం జరిగిందని తెలంగాణా రాష్ట్ర ము లో మంథని అంటేనే దుద్దిళ్ల కుటుంబం అని రాష్ట్ర ప్రజలు దేశం మొత్తం దుద్దిళ్ల కుటుంబం అంటేనే మంథని అని చెప్పుకోవడం జరుగుతుందని లావణ్య తెలిపారు. అలాగే రామగిరి మండలం లో శ్రీ శ్రీపాద రావు జయంతి కార్యక్రమం లో శ్రీ మన తెలంగాణా రాష్ట్ర ఐటీ పరిశ్రమల దుద్దిళ్ల శ్రీదర్ బాబు ని కలిసి శ్రీపాద జయంతి వేడుక అభినందనలు తెలిపిన ముస్త్యాల తాజా మాజీ సర్పంచ్ రామగిరి లావణ్య. ఈకార్యక్రమంలో ఉప్ప సర్పంచ్ వేణుగోపాల రావు గ్రామ సీనియర్ కాంగ్రెస నాయకులు జక్కుల యాదగిరి సదానందం శివ శ్రావణ్ కుమార్ శ్రీను కిరణ్ రాకేష్ సర్వేశ్ శంకర్ సమ్మయ్య కిరణ్ మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

# మహిళల ఆర్థిక అభివృద్ధికి సంపూర్ణ సహకారం

**రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు**

**మంథని, మార్చి 2 (నినాదం న్యూస్)**
మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెంది స్వయం సమృద్ధి సాధించే దిశగా ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తుందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు అన్నారు. శనివారం మంథని పట్టణంలో ఎన్.ఏ.సి ను సందర్శించి మహిళలకు రెండవ బ్యాచ్ కుట్లు, అల్లికల శిక్షణను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందించే అవకాశాలను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకుంటూ కుట్లు, అల్లికలను సంపూర్ణంగా నేర్చుకోవాలని, వివిధ డిజైన్లలో మహిళల దుస్తులుకుట్టడం, డిజైన్లు రూపొందించడం నేర్చుకుంటే గణనీయంగా ఆదాయాన్ని ఆర్జించే అవకాశం ఉంటుందని మంత్రి తెలిపారు. ప్రతి బ్యాచ్ లో శిక్షణకు వచ్చే మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్ అందిస్తున్నామని, మహిళలు శిక్షణను సంపూర్ణంగా వినియోగించుకుంటూ తమ కాళ్లపై తాము నిలబడే విధంగా ఆదాయం అర్జించాలని అన్నారు. మంచి టెయిలరింగ్ నైపుణ్యం ఉన్న వారికి మార్కెట్ లో మంచి అవకాశాలు అందుబాటులో ఉంటాయని మంత్రి పేర్కొన్నారు. మంథని ఎన్.ఏ.సి లో శిక్షణ పొందే మహిళలకు అవసరమైన మౌలిక



వసతులు కల్పించడం జరుగుతుందని, మహిళల అభ్యర్థన మేరకు వెంటనే స్టాండింగ్ ఫ్యాన్లు ఏర్పాటు చేయాలని మంత్రి సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఏ.సి ఇంచార్జి బి.రజిత, మహిళలు, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## గృహజ్యోతి పథకం ప్రారంభించిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్



**గోదావరిఖని, మార్చి 02 (నినాదం న్యూస్)**
పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలో భాగంగా 6 గ్యారంటీల అమలకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని అందులో భాగంగా మహాలక్ష్మి పథకంలో ఉచిత ప్రయాణం, 10లక్షల వరకు ఆరోగ్యశ్రీ మీద ఉచిత వైద్యం, అందిస్తున్నామని నేడు గృహజ్యోతి పథకంలో భాగంగా 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు ప్రతి ఇంటికి అందజేస్తున్నామని ఈ రోజు రామగుండం 21వ డివిజన్ ముబారక్ నగర్ లో జీరో మీటర్ కరెంట్ బిల్లుని వినియోగదారులకు అందజేసిన మాన్యశ్రీ రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను తప్పకుండా నెరవేరుస్తుందని ఇందులో భాగంగానే ఈరోజు 200 యూనిట్ల వరకు గృహ జ్యోతి పథకంలో భాగంగా జీరో కరెంటు మీటర్ బిల్లుని వినియోగదారులకు అందజేయడం జరిగిందని,వినియోగదారులకు జీరో కరెంటు బిల్లుని అందజేసిన ఎమ్మెల్యే మక్కన్ సింగ్ వినియోగదారులతో సంభాషించి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటున్నదని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట 21వ డివిజన్ కార్పొరేటర్ అమ్రీన్ ఫాతిమా సలీం బేగ్, ట్యూషన్ ప్రెసిడెంట్ తో పాటు కార్పొరేషన్ కార్పొరేటర్లు వివిధ ప్రముఖ నాయకులు ఆయా విభాగాల అధ్యక్షులు తదితరులు కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరిని ప్రేమతో పిలిచే వ్యక్తి సీనియర్ విలేకరి జబ్బార్‌ఖాన్

- బసంత నగర్ సిమెంట్ ఫ్యాక్టరీ అధ్యక్షుడు భయ్యపు మనోహర్ రెడ్డి



**రామగిరి, మార్చి 2 (నినాదం న్యూస్)**
ప్రతి ఒక్కరిని ప్రేమతో నవ్వుతూ పలకరించే వ్యక్తి సీనియర్ పాత్రికేయుడు జబ్బార్ ఖాన్ అని బసంత నగర్ సిమెంట్ ఫ్యాక్టరీ అధ్యక్షుడు కన్నాల వ్యవసాయ పరపతి సంఘం అధ్యక్షుడు రాణాపూర్ మాజీ సర్పంచ్ బయ్యపు మనోహర్ రెడ్డి అన్నారు. ఇటీవల జబ్బార్ ఖాన్ బిట్ బిట్ అకాడమీ వారు జబ్బర్ ఖాన్ సేవలను గుర్తించి ఆయనకు 2024 ఉత్తమ విలేకరిగా రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుగంటి చందర్ ఆట మల్లేష్ జబర్దస్త్ వెంకీ మంకీ చేతుల మీదుగా అవార్డును అందజేశారు. దీంతో ఆయన శ్రేయోభిలాషులైన బసంత్ నగర్ సిమెంట్ ఫ్యాక్టరీ అధ్యక్ష కార్యదర్శులు బయ్యపు మనోహర్ రెడ్డి దాడి మహేష్ పరిషవేన శ్రీనివాస్ పోతుల ప్రసాద్ నగునూరి రమేష్ తదితరులు శనివారం పూలమాల వేసి తలపాక ధరించి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా పాత్రికేయ వృత్తిలో ఉంటూ ఎవరికి అన్యాయం చేసే వార్తలు రాయకుండా ప్రజలకు అవసరమైన వార్తలు మాత్రమే వ్రాసే వ్యక్తి జబ్బార్ ఖాన్ అని మనోహర్ రెడ్డి అన్నారు. ఉమ్మడి కమాన్ పూర్ మండలం తో పాటు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఆయనకు ఎంతో పేరు ఉందని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని అవార్డులు అందుకోవాలని మనసారా కోరుకుంటూ శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఘనంగా స్వర్గీయ శ్రీపాదరావు జయంతి వేడుకలు



**రామగిరి, మార్చి 2 (నినాదం న్యూస్)**
రామగిరి మండలం పన్నూర్ గ్రామంలో శనివారం మాజీ స్పీకర్ స్వర్గీయ దుద్దిల్ల శ్రీపాద రావు 87వ జయంతి సందర్భంగా పన్నూరు ఎంపిటిసి చిందం మహేష్ ఆధ్వర్యంలో గడ్డం శ్రావణ్ కుమార్ ఎఫ్, ఎ ఎస్సి లైజర్ ఆఫీసర్ చేతుల మీదుగా పన్నూరు గ్రామపంచాయతీ పరిధిలో గల 50 మంది పేదలకు బిర్యానీ ప్యాకెట్లు పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తాటి సతీష్ గౌడ్ పెరమళ్ళ ప్రసాద్ గౌడ్, గంధం రమేష్, ముస్త్యాల శ్రీనివాస్ ,గంధం శ్యాం, మరియు పన్నూర్ విలేజ్ యూత్ ప్రెసిడెంట్ అజయ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీపాదరావు జీవిత చరిత్రపై వ్యాసరచన పోటీలు



**రామగిరి, మార్చి 2 (నినాదం న్యూస్)**
రామగిరి మండలం బేగంపేటలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించినట్లు రామగిరి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు దాసరి శివ తెలిపారు. శనివారం స్వర్గీయ శ్రీపాదరావు జయంతిని పురస్కరించుకొని అయన జీవిత చరిత్రపై నిర్వహించిన ఈ పోటీల్లో జి.అక్షయ, ఐ.మేఘమాల, బి. అంకిత, ఎస్.పూర్ణ చందర్, ఐ.రాంచరణ్, కె.లాస్యలు విజేతలుగా నిలిచారు.విజేతలకు రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు చేతుల మీదుగా బహుమతి ప్రధానోత్సవం ఉండబోతుందని దాసరి శివ తెలిపాడు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దుర్కి కొమురయ్య, ఇల్లందుల సంజీవ్, ఏట రమేష్, కట్టగోని సాగర్‌లు పాల్గొన్నారు.

## వన్‌టౌన్ సీఐని సన్మానించిన ఖని రెడ్డి సంక్షేమ సంఘం



**గోదావరిఖని, మార్చి 2 (నినాదం న్యూస్)**
గోదావరిఖని ఒకటవ టౌన్ సిఐగా బాధ్యతలు చేపట్టిన ఇంద్రసేనారెడ్డి ని సన్మానించిన గోదావరిఖని రెడ్డి సంక్షేమ సంఘం కార్యవర్గం శాలువాతో సన్మానించి బోకే అందజేసి నారు ఈ యొక్క కార్యక్రమంలో గోదావరిఖని రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు కంకణాల ముకుంద రెడ్డి జనరల్ సెక్రెటరీ పిన్నింటి శ్రీనివాసరెడ్డి కోశాధికారి ఉర సమ్మిరెడ్డి నాయకులు తుమ్మల రాజారెడ్డి కాసర్ల సురేందర్ రెడ్డి, తుమ్మెత్తుల దేవేందర్ రెడ్డి చందుపట్ల రణ వీరారెడ్డి మూల రమేష్ రెడ్డి చందుపట్ల తిరుపతిరెడ్డి చందుపట్ల రాజారెడ్డి చల్లా రవీందర్ రెడ్డి కొత్త శ్రీనివాస్ రెడ్డి చిర్ర సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఇంద్రసేనారెడ్డి సిఐ గారు మాట్లాడుతూ గోదావరిఖనిలో సేవా మరియు ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాల్లో పాల్గొని మంచి పేరు తీసుకురావాలని పూర్తి సహాయ సహకారాలు అందించాలని కోరినారు.

# వరి ధాన్యం అక్రమాలపై సమగ్ర విచారణ చేపట్టాలి



**వనపర్తి జిల్లా ప్రతినిధి, మార్చి 2 (నినాదం న్యూస్)**
జిల్లాలో రైస్ మిల్లులకు కేటాయించిన సీఎంఆర్ వరి ధాన్యం అక్రమాలపై సమగ్ర విచారణ చేపట్టాలని సిపిఐ జిల్లా కార్యదర్శి కె విజయ రాములు డిమాండ్ చేశారు. శనివారం వరి ధాన్యం అక్రమాలపై వనపర్తి అంబేద్కర్ చౌరస్తాలోసిపిఐ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయానికి వెళ్లి లోకల్ బాడీ అడిషనల్ కలెక్టర్ సంచి త్ గంగ్వార్ కు వినతి పత్రం అందజేశారు. అదనపు కలెక్టర్ వినతిని కలెక్టర్ కు పంపుతామన్నారు. అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శి, నేతలు మాట్లాడారు. కొనుగోలు కేంద్రాలలో వరి ధాన్యం సేకరించి, బియ్యం తయారుచేసి ఇవ్వాలని మిల్లులకు సివిల్ సప్లై శాఖ ధాన్యం అప్పగించిందని, బియ్యం పెట్టాల్సిన గడువు ఎప్పుడో ముగిసిన ఇప్పటికీ పెట్టలేదన్నారు. జనవరి 31వ తేదీ వరకు బియ్యం పెట్టాలని రైస్ మిల్లర్లను ఆదేశించినా బే ఖాతారు చేశారన్నారు. దీంతో జిల్లా కలెక్టర్ మళ్లీ ఫిబ్రవరి 20వ తేదీకి గడువు పొడిగించారని,అయినా పూర్తిస్థాయిలో బియ్యం పెట్టలేదన్నారు. కొందరు మిల్లర్లు ప్రభుత్వ ధాన్యం బియ్యం చేసి వ్యాపారం చేయటమే కారణమని ఆరోపించారు. ఇటీవల చిన్నంబాయి మండలం పెద్ద దగడ లో వనపర్తి మండలం నాచ హల్లు కి చెందిన ఒక మిల్లర్ లక్ష 15 వేల బస్తాలు నిలువ చేశారన్నారు. పెద్దకొత్తపల్లి మండలానికి చెందిన హమాలీల ద్వారా రాత్రిపూట పెద్ద దగడలోని గోదాం నుంచి ధాన్యం తీసుకు వెళుతుండగా పట్టుకున్నారన్నారు. ఇందులో 13 మందిపై కేసులు పెట్టి కొందరిని అరెస్టు చేశారని, అక్రమాలకుఇదొక ఉదాహరణగా పేర్కొన్నారు. ప్రభుత్వం మిల్లులకు కేటాయించిన ధాన్యం, ఇప్పటివరకు వారు పెట్టిన బియ్యం, మిల్లులో ఉన్న ధాన్యం స్టాక్ లెక్కలను పరిశీలించి, మిల్లర్లను వారికి అండగా నిలుస్తున్న వారిపై కేసులు నమోదు చేసి జైలుకు పంపాలని కోరారు. జిల్లా కలెక్టర్ స్పందించకుంటే ఆందోళన ఉధృతం చేస్తామన్నారు. పి. కళావతమ్మ, శ్రీహరి, గోపాలకృష్ణ, రాబర్ట్, రమేష్, రాజనగరం కృష్ణయ్య, నరేష్, కుతుబ్, చంద్రశేఖర్, మహేష్, బాలకృష్ణ, కురువ రాముడు తదితరులు పాల్గొన్నారు.

# పశువధశాలకు టెండర్ నిర్వాహణ



**నిజామాబాద్ ప్రతినిధి, మార్చి 2 (నినాదం న్యూస్)**
నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పశువధ శాలకు మున్సిపల్ అధికారులు టెండర్లు ఓపెన్ చేసి అత్యధికంగా బీడ్ చేసిన వారికి టెండర్ ను అప్పగించారు. శనివారం నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో స్లాటర్ హౌజ్ లోని మూడు మాంసం కేంద్రాలకు టెండర్లు నిర్వహించారు. అయితే మూడింట్లో ఒక్క బీఫ్ (ఎద్దు కూర)కు మాత్రమే టెండర్ నిర్వహించినట్లు, మరో రెండు టెండర్లను త్వరలో జరుగలేవని మున్సిపల్ కమిషనర్ మంద మకరంద్ తెలిపారు. పశువధ శాలను దక్కించుకునేందుకు 8 మంది టెండర్లు వేయగా వారిలో మహ్మద్ ఇమ్రాన్ ఖురేషి 23 లక్షల 6 వేలకు అత్యధికంగా ధరను కోడ్ చేసి దక్కించుకున్నారు. గతేడాది పశువధ టెండర్ కు 19 లక్షలు పలుకగా ఈసారి 4 లక్షలు అదనపు ధర దక్కినట్లయింది.

# రౌడీటర్లు తమ నడవడికను మార్చుకోవాలి

- పోలీస్ కమీషనర్ కల్మేశ్వర్ సింగేవార్



**నిజామాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 2 (నినాదం న్యూస్)**
రౌడీ షిటర్లు తమ నడవడికను మార్చుకోవాలని, శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని నిజామాబాద్ పోలీస్ కమీషనర్ కల్మేశ్వర్ సింగేవార్ అన్నారు. శనివారరం పోలీసు పరేడ్ గ్రౌండ్ లో రౌడీ షీటర్ల మేళా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ నిజామాబాద్ పోలీస్ కమీషనరేటు పరిధిలోని నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్ పరిధిలో మొత్తం 326 మంది రౌడీ షీటర్లు ఉన్నారని, ఈ మేళాలో రౌడీషిటర్ల దినచర్యలను వారి రాకపోకలను క్షుణ్ణంగా తెలుసుకోవడం జరుగుతుందన్నారు. వాళ్లు ఇప్పటి వరకు ఎవరెవరిని కలిసారు, ఎందుకోసం కలుస్తున్నారు, భవిష్యత్తులో ఎలాంటి అల్లర్లకు / శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తారు అనే దానివి ఎప్పటికప్పుడు తెలుసుకుంటామన్నారు. రౌడీ షిటర్లు వారు ప్రతీ రోజు వారి ఉద్యోగం నిర్వహించుకుంటు వారి ఇంటి వద్దనే ఉండాలని ఏ తగాదాలలో పాల్గొనవద్దని, ప్రధాన కూడళ్లలో సమావేశాలలు నిర్వహించకూడదని, రాత్రి సమయాల్లో హొటళ్ల వద్ద పాన్ షాపుల వద్ద ఉండరాదని సీపీ సూచించారు. ఎవ్వరికైనా వ్యక్తిగత ప్రతిష్టకు భంగం కలిచించడం లేదా సమాజంలో ఉద్రిక్తతలను రేపే విధంగా వ్యవహారించిన వారిపై క్రిమినల్ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతీసారీ చట్ట ప్రకారం కేసులు నమోదు అవుతుంటాయని, వారిపై పి.డి యాక్టు నమోదు చేస్తాము అని హెచ్చరించారు. శాంతి భద్రతల పరిరక్షణ కొరకై పోలీస్ శాఖ ఎల్లవేళలా అప్రమత్తంగా ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో ప్రొబైషనరీ ఐ.పి.ఎస్ బి. చైతన్య రెడ్డి, నిజామబాద్, ఆర్మూర్, బోధన్ ఎ.సి.పిలు ఎల్. రాజా వెంకట్ రెడ్డి, బస్వారెడ్డి, పి. శ్రీనివాస్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీ శ్రీశైలం, సి.ఐలు, ఎస్.ఐలు పాల్గొన్నారు.

# ప్రతి చిన్నారికి చుక్కల మందు తప్పనిసరి

- పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం చేయాలి
- జిల్లా కలెక్టర్ శ్రీమతి షేక్ యాష్మిన్ భాషా

**జగిత్యాల, మార్చి 2 (నినాదం న్యూస్)**
జిల్లా పరిధిలో ప్రతి ఒక్క చిన్నారికి పోలియో చుక్కల మందు తప్పనిసరి వేయాలని జిల్లా కలెక్టర్ శ్రీమతి షేక్ యాష్మిన్ భాషా గారు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాలో మార్చి 3వ తేదీ నుండి పల్స్ పోలియో కార్యక్రమం ప్రారంభం అవుతుందని తెలిపారు. గత 25 సంవత్సరాల నుండి నిర్వహిస్తున్న ఈ కార్యక్రం వల్ల భారతదేశం నుండి పోలియో వ్యాధి పూర్తిగా నిర్మూలన జరిగింది. భారతదేశంలో చివరి పోలియో కేసు 2011 లో పశ్చిమ బెంగాల్ లో నమోదైనట్టు తెలిపారు. తర్వాత వరుసగా మూడు సంవత్సరాల వరకు భారత దేశంలో ఒక్క పోలియో కేసు కూడా నమోదు కాలేదు, అందుకు 2014 లో ప్రపంచ ఆరోగ్య సంస్థ భారతదేశం పోలియో రహిత దేశంగా గుర్తించిందని అన్నారు. అయినా ఇప్పటికీ ప్రక్క దేశాలైన పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్ లలో పోలియో కేసులు నమోదు అవుతున్నందున భారతదేశంలో కూడా పోలియో వ్యాధి రాకుండా, పల్స్ పోలియో కార్యక్రమం తప్పనిసరి అని అన్నారు. జిల్లాలో 0–5 సంవత్సరంలా లోపు పిల్లలు 93,832 వున్నట్లు



అంచనా, జిల్లాలోని అర్హులైన ఈ అందరికీ పోలియో చుక్కలు వేసే విధంగా ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగినది అని, గతంలో మాదిరిగానే జిల్లాలోని వివిధ శాఖల అధికారుల సమన్వయంతో పనిచేసి జిల్లాలోని 0-5సం. లోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించి, లక్ష్యాన్ని పూర్తి చేయవలసిందిగా కోరారు. మన జగిత్యాల జిల్లా పోలియో రహిత జిల్లాగా ఇలాగే శాశ్వతంగా నిలిచి, మన పిల్లలను భవిష్యత్ అంగవైకల్యం నుండి రక్షించుకోవాలంటే పోలియో చుక్కలు తప్పక వేయించాలని తెలిపారు. జిల్లాలో వలస కూలీలు ఉండే ప్రాంతాలు, ఇటుక బట్టీలలో పనిచేసే వారి పిల్లలు, బిక్షాటకులు వుండే ప్రదేశాలు, ఊరుకి దూరంగా వుండే వివిధ పరిశ్రమలు వంటి 219 హై రిస్క్ ప్రదేశాలను గుర్తించడం జరిగినది, ఇలాంటి ప్రదేశాల్లో సుమారు 2415 మంది, ఐదు సం.లోపు పిల్లలు వున్నట్లు గుర్తించడం జరిగిందని ఇలాంటి వారందరికీ వాక్సిన్ చేయుటకు 24 మొబైల్ టీమ్స్ ఏర్పాటుచేయడం జరిగింది. ఈ ప్రదేశాలలోని పిల్లలు పోలియో చుక్కలు వేయించుకునే విధంగా యాజమాన్యాలు కూడా సహకరించాలని తెలిపారు. ఈ జాతీయ పల్స్ పోలియో కార్యక్రమం ఈ నెల 3వ తేది నుడి 5వ తేది వరకు కొనసాగునని, మొదటి రోజు ఆయ ప్రదేశాల్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక పల్స్ పోలియో కేంద్రాల్లో చుక్కలు వేయబడునని, తరువాతి రెండురోజులు సిబ్బంది ఎవరైనా మిగిలి పోయిన పిల్లలకు గృహ సందర్శ ద్వారా చుక్కలు వేయుదురని, జిల్లలో మొత్తం 507 పల్స్ పోలియో కేంద్రాలను ఏర్పాటు చేసి, 2028 సిబ్బందిని ఎంపికచేసి శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్స్, ఆశ కార్యకర్తలతోపాటు స్వశక్తి సంఘల సభ్యులను, స్వచ్ఛంద కార్యకర్తలను కూడా భాగస్వామ్యులను చేయడం జరిగిందని అలాగే ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రతి ఒక్కరి భాధ్యత తప్పనిసరి అని ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమాన్ని పర్యవేక్షించడానికి 50 పర్యవేక్షకులను ఏర్పాటు చేయడం జరిగినది. మండల, జిల్లా స్థాయి అధికారులు కూడా కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తూ పకడ్బందిగా అమలయ్యేలా ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా వివరించారు.

## నిండు జీవితానికి రెండు చుక్కలు...

- పోలియో చుక్కలు వేయిద్దాం పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దాం
- బీఎస్పీ రాష్ట్ర కన్వీనర్ ఆకినపల్లి శిరీష

**జమ్మికుంట, మార్చి 2 (నినాదం న్యూస్)**



రాష్ట్ర వ్యాప్తంగా నేడు జరిగే పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొని 5 సంవత్సరాల లోపు పిల్లలకు పోలియో చుక్కలు బాధ్యత గా వేయించి పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దామని బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కన్వీనర్ ఆకినపల్లి శిరీష ఒక ప్రకటనలో తెలిపారు. పోలియో రైతు సమాజం కొరకు ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించే ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములై 0 నుండి 5 సంవత్సరాల లోపు పిల్లలకు పోలియో చుక్కల మందు వేయించాలని ఆమె తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. పోలియో చుక్కలు వేయించడం వల్ల పోలియో రహిత సమాజాన్ని నిర్మించుకోవచ్చని పిల్లల బంగారు భవిష్యత్తును కాపాడుకోవాలని తప్పకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేంద్రాలలో పోలియో చుక్కలు వారికి భవిష్యత్తులో ఎలాంటి అంగవైకల్యం రాకుండా జాగ్రత్త పడాలని ఆనన్నారు. పోలియో రహిత సమాజం కొరకు మనం కూడా మద్దతు తెలుపుతూ ప్రజలకు అవగాహన కల్పించి పోలియో కేంద్రాలకు పసిపిల్లలను తీసుకొని వెళ్లే విధంగా తల్లిదండ్రులకు తెలియజేయాలని కోరారు.

## జార్జియా దేశంలో వైద్య విద్యార్థి మృతి

- విద్యార్థి మృతితో జూపాకలో విషాద ఛాయలు



**జమ్మికుంట, మార్చి 2 (నినాదం న్యూస్)**
హుజురాబాద్ మండలం జూపాక గ్రామానికి చెందిన పంజాల రిచిత(20) శుక్రవారం అర్ధరాత్రి ఊపిరితిత్తుల వ్యాధి తో చికిత్స పొందుతూ మృతి చెందింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం పంజాల కవిత రాజు కుమార్తె జార్జియా దేశంలో వైద్య విద్యలో ద్వితీయ సంవత్సరం చదువుతుండగా కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో బాధపడుతుండగా అక్కడి తోటి విద్యార్థులు చికిత్స కోసం హాస్పిటల్ చేర్పించినారు. విద్యాభ్యాసం హుజురాబాద్ లో మొదటి నుండి ఆరో తరగతి వరకు విజ్ఞాన్ ప్రైవేట్ స్కూల్లో ఏడు నుండి పదో తరగతి వరకు జమ్మికుంటలోని ప్రైవేట్ కాకతీయ హైస్కూల్లో ఇంటర్ మీడియట్ కోరుట్ల మాస్టర్ కాలేజీలో చదివింది తండ్రి జగిత్యాల జిల్లాలో విద్యుత్ శాఖలో ఈ ఆర్ వో ఆఫీస్ లో సీనియర్ అసిస్టెంట్ గా పని చేస్తున్నారు. ఆమె మృతి పట్ల గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## బండి ప్రజాహిత యాత్రకు జమ్మికుంట జడ్పిటిసి దూరం

**ప్రజాహిత యాత్రకు సమాచారం లేదు జడ్పిటిసి శ్రీరామ్ శ్యామ్**

**జమ్మికుంట, మార్చి 2 (నినాదం న్యూస్)**



బిజెపి జాతీయ కార్యదర్శి కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్ ప్రజాహిత యాత్ర కు జమ్మికుంట జడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యామ్ దూరంగా ఉన్నారు. గత రెండు రోజుల నుండి హుజురాబాద్ ఇల్లందకుంట జమ్మికుంట మండలాలలో బండి సంజయ్ ప్రజా యాత్ర కొనసాగుతుండగా జమ్మికుంట జడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యామ్ దూరంగా ఉన్నారు. జమ్మికుంట మండలం వావిలాల గ్రామం నుండి బండి సంజయ్ ప్రజాహిత యాత్ర ప్రారంభం కాగా జమ్మికుంట జడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ షాంపు బిజెపి నాయకులు సమాచార ఇవ్వలేదని అందుకే ఆయన ఈ యాత్రలో పాల్గొనలేదని స్థానికంగా జోరుగా చర్చ జరుగుతుంది. మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల సమయంలో టిఆర్ఎస్ పార్టీ నుండి వెళ్లి బిజెపిలో చేరిన జడ్పిటిసి ఈటెల రాజేందర్ గెలుపు కొరకు తన వంతు ప్రయత్నం చేశారు ఈటల రాజేందర్ కు ముఖ్య అనుచరుడిగా నమ్మకమైన వ్యక్తిగా జడ్పిటిసి కి మంచి పేరు ఉంది. కానీ బండి సంజయ్ మొదలుపెట్టిన ప్రజాహిత యాత్రలో శ్యామ్ లేకపోవడంతో అతని అభిమానులు అనుచరులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ప్రజల చేత ఎన్నుకోబడ్డ ఒక ప్రజాప్రతినిధికి తన మండలంలో జరుగుతున్న కార్యక్రమానికి సమాచారం ఇవ్వకపోవడం ఏంటని బిజెపి నాయకులను ప్రశ్నిస్తున్నారు. నియోజకవర్గంలో అందరిని కలుపుకొని పోతేనే ఎంపీగా బండి సంజయ్ కి మంచి భవిష్యత్తు ఉంటుందని భవిష్యత్తులో నాయకుల మధ్య దూరం పెరిగితే ఆ నష్టం బిజెపికే ఉంటుందని పలువురు రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. ఈ విషయంపై జడ్పిటిసి శ్యామును వివరణ కోరగా తనకు ముందస్తు సమాచారం లేదని అందుకే రాలేకపోయానని సమాచారం ఉంటే వచ్చేవాడిని ఆయన తెలిపారు.

# నా జీవితం కరీంనగర్ ప్రజలకే అంకితం

- కరీంనగర్ అభ్యర్థిగా ప్రకటించినందుకు
- మోదీకి ధన్యవాదాలు
- కరీంనగర్ ప్రజల అభ్యున్నతి కోసం నిరంతరం పాటుపడతా
- కరీంనగర్ నుండి భారీ మెజారిటీ గెలిపించి సత్తా చాటండి
- జమ్మికుంట ప్రజాయాత్ర సభలో ఎంపీ బండి సంజయ్

**జమ్మికుంట, మార్చి 2 (నినాదం న్యూస్)**
జమ్మికుంటలో అడుగుపెట్టగానే కేంద్రం కరీంనగర్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థిగా ప్రకటించడం సంతోషంగా ఉందని కరీంనగర్ ఎంపీ బీజేపీ జాతీయ కార్యదర్శి బండి సంజయ్ కుమార్ అన్నారు. శనివారం ప్రజా యాత్రలో భాగంగా కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ జమ్మికుంట పట్టణంలో ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్ లో ఆయన మాట్లాడుతూ, కరీంనగర్ ప్రజలు తలెత్తుకునేలా పనులు చేస్తానని కేంద్రం నుండి అధిక నిధులు తీసుకొచ్చి కరీంనగర్ పార్లమెంటును అభివృద్ధి చేస్తానని కరీంనగర్ ప్రజల అభ్యున్నతి కోసం నిరంతరం పాటు పడతానని ఆయన అన్నారు. కరీంనగర్ పార్లమెంటు అభ్యర్థిగా ప్రధానమంత్రి మోడీ నేను జమ్మికుంటలో అడుగుపెట్టగానే ప్రకటించడం సంతోషంగా ఉందని మీ ఆశీస్సులతో వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన జమ్మికుంట పట్టణ ప్రజలను కోరారు. అన్నా అని పిలిస్తే పలుకుతానని అభివృద్ధి విషయంలో రాజీపడనని దేశంలో మోడీ నేతృత్వంలో మళ్లీ బిజెపి అధికారంలోకి వస్తుందని ఇందులో ఎలాంటి సందేహం లేదని కేంద్రం నుంచి నిధులు తీసుకువచ్చి కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గం ఆయన అన్నారు. బండి సంజయ్ ప్రజా యాత్రను పట్టణ ప్రజలు ఆదరించి అక్కున చేర్చుకున్నారు. ఎవరు ఊహించని తేదీలో స్వచ్ఛందంగా వేలాదిమంది జనం సంజయ్ కార్నర్ మీటింగ్ కు హాజరయ్యారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఉంటేనే దేశ ప్రజలు ప్రశాంతంగా ఉంటారని దేశ పౌరులు అందరు కూడా ప్రధాని మోడీ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని రాష్ట్రంలో అన్ని స్థానాలు బిజెపి గెలుచుకుంటుందని ఇందులో ఎలాంటి సందేహం అవసరం లేదని సంజయ్ అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు ఓ బి సి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్ జమ్మికుంట మండల అధ్యక్షుడు సంపెల్లి సంపత్ రావు పట్టణ అధ్యక్షుడు జీడి మల్లేష్ నియోజకవర్గ కన్వీనర్ మాడ గౌతమ్ రెడ్డి పట్టణ ప్రధాన కార్యదర్శి పల్లెపు రవి దొంతుల రాజకుమార్ జమ్మికుంట మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం శ్రీనివాస్ మోడెం రాజు రాకేష్ ఠాగూర్ అప్పం మధు గట్టు సాయిరాం మహిళా నేతలు గర్రెపల్లి నిరుపమారాణి ఇటుకల స్వరూప రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

